ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.04.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అస్సాం, కేరళ, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈరోజు సాయంత్రంతో ముగియనుంది.
2. వలస కార్మికులకు పంపిణీ చేసే ఐదు కిలోల ఉచిత వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల రోజువారీ కోటాను రెట్టింపు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
3. ఈరోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు గౌహతిలో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ తో తలపడనుంది.

**CAMPAIGNING-ASSEMBLY POLLS**

అస్సాం, కేరళ, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈరోజు సాయంత్రంతో ముగియనుంది. వివిధ రాజకీయ పార్టీల అగ్రనేతలు ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. అస్సాంలోని 126 స్థానాలకు, కేరళలోని 140 స్థానాలకు, పుదుచ్చేరిలోని 30 స్థానాలకు గురువారం నాడు ఒకే విడతలో పోలింగ్ జరగనుంది.

నిన్న అస్సాంలోని బార్పేట, హోజాయ్, దిబ్రూఘుర్‌లలో బీజేపీ అగ్రనేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభలు నిర్వహించారు. అస్సాంలో బీజేపీ వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్న ధీమాను మోదీ వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా, ప్రాంతం అభివృద్ధి తమ పార్టీకి, NDAకు ప్రాధాన్యత అని ఆయన పునరుద్ఘాటించారు. గత పదేళ్లుగా అస్సాంలో శాంతి, శ్రేయస్సు వెల్లివిరిశాయని మోదీ పేర్కొన్నారు.

**S/B – PM MODI**

కాంగ్రెస్ పార్టీ కూడా రాష్ట్రంలో తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. నిన్న గౌహతిలో జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకురాలు సెల్జా మాట్లాడుతూ.... కాంగ్రెస్ అందరికీ న్యాయం, సమాన హక్కుల కోసం నిలబడుతుందని అన్నారు. మరోవైపు అసోం గణ పరిషత్, అసోం జాతీయ పరిషత్, రైజోర్ దళ్ వంటి ఇతర రాజకీయ పార్టీలు కూడా రాష్ట్రవ్యాప్తంగా తమ ప్రచార ప్రయత్నాలను వేగవంతం చేశాయి.

పుదుచ్చేరిలో నిన్న బీజేపీ సీనియర్ నాయకుడు అమిత్ షా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, డీఎంకే నాయకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం. కె. స్టాలిన్ వంటి ప్రముఖ నాయకులు ర్యాలీలు, బహిరంగ సభల్లో పాల్గొన్నారు.

కేరళలో కూడా ప్రచార పర్వం ఉధృతంగా సాగింది, వివిధ రాజకీయ పార్టీల సీనియర్ నేతలు రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించారు.

మరోవైపు, తమిళనాడులోని ఏక విడత పోలింగ్‌కు, పశ్చిమ బెంగాల్ మొదటి విడత పోలింగ్ కు సంబంధించిన నామినేషన్ల పరిశీలన ఈరోజు చేపడతారు. ఈ రెండు చోట్లా నామినేషన్ల దాఖలు నిన్నటితో ముగియగా, అభ్యర్థులు తమ పేర్లను గురువారం వరకు ఉపసంహరించుకోవచ్చు.

తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు, అలాగే పశ్చిమ బెంగాల్‌లో మొదటి విడతలోని 152 నియోజకవర్గాలకు ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. పశ్చిమ బెంగాల్ రెండో విడతలో 142 స్థానాలకు ఈ నెల 29న పోలింగ్ జరుగుతుంది. ఈ నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు వచ్చే నెల 4వ తేదీన జరుగుతుంది.

**NSD**

**GOVT - LPG DOUBLE**

వలస కార్మికులకు పంపిణీ చేసే ఐదు కిలోల ఉచిత వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల రోజువారీ కోటాను రెట్టింపు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ నీరజ్ మిట్టల్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు. చమురు మార్కెటింగ్ సంస్థల సహకారంతో, ఈ ఐదు కిలోల ఎల్‌పీజీ సిలిండర్లను రాష్ట్ర ప్రభుత్వాలకు, ఆహార, పౌర సరఫరాల శాఖలకు

కేటాయిస్తామని, వీటిని కేవలం వలస కార్మికులకు మాత్రమే సరఫరా చేయాలని ఆయన పేర్కొన్నారు. వలస కార్మికులకు అందజేసే సగటు రోజువారీ సరఫరా ఆధారంగా ఈ పెంచిన కేటాయింపులు ఉంటాయని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. మార్చి నెలలో ప్రకటించిన 20 శాతం పరిమితి కంటే ఈ సవరించిన కోటా అదనంగా ఉంటుంది. గత నెల 23వ తేదీ నుండి ఇప్పటివరకు దాదాపు ఆరు లక్షల 75 వేల ఐదు కిలోల ఎల్‌పీజీ సిలిండర్లు పంపిణీ అయ్యాయి.

**NSD**

**HEALTH DAY**

ఈరోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న దీనిని జరుపుకుంటారు. `అందరికీ ఆరోగ్యం, దృఢమైన భవిష్యత్తు దిశగా` అనేది ఈ ఏడాది ఇతివృత్తంగా ఉంది.

**NSD**

**VP- HEALTH DAY**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్ ఆరోగ్యమే సుఖమయ, సంపన్న సమాజానికి పునాది అని పేర్కొన్నారు. నివారణ, ఆరోగ్య సంరక్షణ, సమతుల్య జీవనశైలి, అందరికీ నాణ్యమైన వైద్య సేవలు సమానంగా అందేలా చూడటం ద్వారా ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని, పిలుపునిచ్చారు. మానవత్వంతో, అంకితభావంతో సేవలందిస్తున్న ఆరోగ్య కార్యకర్తల అలుపెరుగని కృషిని కూడా ఉపరాష్ట్రపతి ఈ సందర్భంగా అభినందించారు.

**NSD**

**WORLD HEALTH DAY-PM**

ఇతరుల సేవ కోసం అలుపెరుగక అంకితభావంతో పనిచేస్తూ, ఆరోగ్యకరమైన ప్రపంచం కోసం కృషి చేస్తున్న వారందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడానికి, ప్రతి వ్యక్తి క్షేమానికి ప్రాధాన్యత

ఇవ్వడానికి అందరూ కలిసి పనిచేయాలని మోదీ పిలుపునిచ్చారు.

**NSD**

**NADDA-HEALTH DAY**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా వైద్యులు, నర్సులు, ఫ్రంట్‌లైన్ కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వారి అంకితభావమే దేశ ఆరోగ్య వ్యవస్థను పటిష్టంగా ఉంచుతుందని కొనియాడారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆయుష్మాన్ భారత్ పీఎం భారతీయ జనౌషధి పరియోజన వంటి విప్లవాత్మక కార్యక్రమాలు ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేశాయని మంత్రి చెప్పారు.

**NSD**

**FARMERS-WELFARE**

ఆహార భద్రతను నిర్ధారించడం రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతలని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. ఈరోజు జైపూర్‌లో జరిగిన ప్రాంతీయ వ్యవసాయ సదస్సులో కేంద్ర మంత్రి ప్రసంగించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పటిష్టమైన బహుముఖ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రైతులను శక్తివంతులుగా, స్వయం సమృద్ధి గలవారిగా మార్చడానికి వ్యవసాయంలో వైవిధ్యం అత్యావశ్యకమని చెప్పారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం సమీకృత వ్యవసాయ వ్యవస్థలపై దృష్టి సారించడం అవసరమని ఆయన అన్నారు.

**NSD**

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు గౌహతిలోని బర్సాపరా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా నిన్న రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది.

**NSD**

## MINES MINISTRY-RULES

ఖనిజ రాయితీ నిబంధనలకు గనుల మంత్రిత్వ శాఖ సవరణలు చేసింది. దీనివల్ల మైనింగ్ లీజులో పక్కనే ఉన్న ఖనిజ ప్రాంతాలను సంబంధిత ఖనిజాలను చేర్చుకోవడానికి మార్గం సుగమమైంది. సవరించిన నిబంధనల ప్రకారం, మైనింగ్ లీజు లేదా లోతైన ఖనిజాల కాంపోజిట్ లైసెన్స్ కలిగి ఉన్నవారు, తమ ప్రాంతానికి ఆనుకుని ఉన్న మరేదైనా ప్రాంతాన్ని ఒకేసారి పొడిగించుకోవడానికి దరఖాస్తు చేసుకుంటే, ఆ దరఖాస్తును ప్రాసెస్ చేయడానికి సరళమైన, సమయ పరిమితితో కూడిన నిబంధనలను రూపొందించారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోపు మార్పు చేర్పులకు రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతి లభిస్తుంది.

**NSD**

## CAMPAIGNING-ASSEMBLY POLLS

Campaigning for the Assembly elections in Assam, Keralam, and the Union Territory of Puducherry draws to a close this evening. In the final hours today, top leaders from various political parties will be making concerted efforts to connect with voters and strengthen their support base across these regions. Polling for 126 seats in Assam, 140 in Keralam and 30 seats in Puducherry will be held in a single phase on Thursday.

Yesterday, Senior BJP leader and Prime Minister Narendra Modi held public meetings at Barpeta, Hojai and Dibrugarh in Assam. Mr Modi expressed confidence that the BJP will form the government in Assam for a third consecutive term. He reiterated that the development of every district and region of the state remains a top priority for his party and the National Democratic Alliance (NDA). He said, the past ten years have been marked by peace and prosperity in Assam.

The Congress has also intensified its campaign in the state. Addressing a press conference in Guwahati yesterday, senior party leader Kumari Selja said the Congress stands for justice and equal rights for all. Meanwhile, other political parties, including the Asom Gana Parishad, Assam Jatiya Parishad, and Raijor Dal, have also stepped up their campaign efforts across Assam.

Puducherry saw hectic campaign activity yesterday, with prominent leaders addressing rallies and public meetings across the Union Territory. Senior BJP leader Amit Shah, Senior Congress leader Rahul Gandhi, and DMK leader and Tamil Nadu Chief Minister M. K. Stalin were among those leading the day's high-voltage campaigning.

In Keralam, the campaign trail remained equally vibrant, with senior leaders from various political parties holding meetings and roadshows across the state.

Meanwhile, scrutiny of nominations will be taken up today for single phase

polling in Tamil Nadu and first phase of voting in West Bengal. The filing of nominations for both concluded yesterday, while candidates can withdraw their names until Thursday. Polling for all 234 Assembly seats in Tamil Nadu, along with 152 constituencies in the first phase in West Bengal, will be held on the 23rd of this month. Polling for the second phase in West Bengal will be held on 29th of this month, covering 142 seats. Counting of votes for all four states and the Union Territory will take place on the 4th of next month.

**BS DP-I 07-04-2026**

**NADDA-HEALTH DAY**

On the World Health Day, Health and Family Welfare Minister Jagat Prakash Nadda has expressed gratitude to all doctors, nurses, and frontline workers. He said that their dedication keeps the country's healthcare system strong. In a social media post, Mr Nadda said that this day reminds the citizens to take better care of their health and follow a balanced lifestyle. He said that country's approach to healthcare combines age-old wisdom with modern science, helping improve lives not just at home but across the world. He said that under the leadership of Prime Minister Narendra Modi transformative initiatives like Ayushman Bharat and the PM Bharatiya Janaushadhi Pariyojana have strengthened the healthcare system, making quality treatment more accessible, affordable, and inclusive for every citizen. The Health Minister also urged countrymen to work together towards building a healthier and stronger nation.

**AKSHIT/1103**

**Health Day**

World Health Day is being celebrated across the globe today to raise awareness about good health practices. The theme this year is "Together for health. Stand with science". On the occasion, Prime Minister Narendra Modi expressed gratitude to all those who dedicate themselves tirelessly to the service of others and work towards a healthier planet.

**SWATI DP-I 07.04.2026**

**WORLD HEALTH DAY-PM**

World Health Day is being celebrated across the globe today to raise awareness about good health practices. The theme this year is "Together for health. Stand with science". Under the theme, the World Health Organisation (WHO) has launched a year-long campaign celebrating the power of scientific collaboration to protect the health of people, animals, plants, and the planet. The campaign spotlights both scientific achievements and the multilateral cooperation needed to turn evidence into action – through a strong focus on the One Health approach.

On the occasion, Prime Minister Narendra Modi expressed gratitude to all those who dedicate themselves tirelessly to the service of others and work towards a healthier planet. In a social media post, Mr Modi also reaffirmed his Government's commitment to building a healthier society. He called upon everyone to keep working together to

strengthen healthcare systems and prioritize well-being for every individual.

**ANUPAM MISHRA/0927**

**BS DP-I 07-04-2026**

**VP- HEALTH DAY**

Vice President CP Radhakrishnan has said that good health is the foundation of a happy, productive, and prosperous society. In a social media post on the World Health Day today, Mr Radhakrishnan called upon everyone to reaffirm the commitment to build a healthier nation by promoting preventive healthcare, balanced lifestyles, and equitable access to quality medical services for all. The Vice President also appreciated the tireless dedication of healthcare workers who serve humanity with compassion and commitment.

**ANUPAM/SAUMYA/1054 HRS**

**SWATI MP-I 07.04.2026**

**MINES MINISTRY-RULES**

Ministry of Mines has notified Amendments to the Mineral Concession Rules, paving way for inclusion of contiguous area and associated minerals in the Mining Lease. The Amended Rules provides simple and time-bound provisions for processing the application made by the holder of a mining lease or composite license of deep-seated minerals for one-time extension of the area to include therein a contiguous area. The Ministry of Mines said that the rules further provides the manner of inclusion of any other mineral, including a minor mineral, in a mining lease. It also mandates the State Government to permit such inclusion within 30 days of the application. The Ministry added that the Amendment also provides the manner of inclusion of major minerals in a lease granted for minor mineral which was executed before the Mines and Minerals (Development and Regulation) Act, 2025.

**CB/SHIVANG/AMAN/0508 HRS**

**BHUPENDRA : SAPNA DP-I 07.04.2026**

**FARMERS-WELFARE**

Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan has said that ensuring food security and increasing farmers' income are the government's top priorities. The Union Minister was addressing the Regional Agriculture Conference held in Jaipur today. He said that concrete and multi-dimensional efforts are being made to strengthen the agriculture sector. He emphasized that diversification in agriculture is essential to empower farmers and make them self-reliant. He said, adopting new

technologies, promoting modern farming practices, and focusing on integrated farming systems are the need of the hour.

Mr. Chouhan said that advancing agriculture while protecting the environment is equally important. He said, special emphasis must be laid on adopting natural farming and ensuring the judicious use of fertilizers. He urged states to create Farmer IDs in mission mode, stating that this initiative will help farmers receive the benefits of government schemes in a direct and transparent manner.

On this occasion, Chief Minister Bhajan Lal Sharma called upon farmers to adopt technology-based and modern agricultural practices instead of traditional farming. He stressed the importance of water conservation, stating that optimal use of limited resources is essential to make agriculture more profitable. He also advised farmers to consult agricultural scientists for crop selection and farming methods to enhance their income.

The one-day Regional Agriculture Conference is being attended by Agriculture Ministers, senior officials, representatives of Farmer Producer Organizations, and progressive farmers from Rajasthan, Gujarat, Maharashtra, Madhya Pradesh, and Goa. Detailed discussions are being held on modern agricultural technologies, innovations, and measures to increase farmers’ income.

**<><>JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/1200 HRS**

**BS DP-I 07.04.26**

**GOVT - LPG DOUBLE**

The government has decided to double the daily allocation of five kilogram free trade LPG (FTL) cylinders available for distribution to migrant labourers across states. Secretary of Ministry of Petroleum and Natural Gas Dr Neeraj Mittal has written a letter to Chief Secretaries of all States and Union Territories in this regard. He said, these five kilogram LPG cylinders will be made available to State Governments and their Food and Civil Supplies Departments for supplying only to migrant laborers in their State, with the support of Oil Marketing Companies. The Petroleum Ministry said, the enhanced allocation will be based on the average daily supply of cylinders provided to migrant workers. The revised allocation goes beyond the earlier cap of 20 per cent specified in March announcement. About six lakh 75 thousand five kilogram LPG cylinders have been sold since 23rd of last month.

**DIPENDRA/1110**

**MORN IPL**

In IPL Cricket, the match between Kolkata Knight Riders and Punjab Kings was abandoned due to rain at the Eden Gardens in Kolkata last night. In today’s fixture, Rajasthan Royals will take on Mumbai Indians at the Barsapara Cricket Stadium in Guwahati at 7:30 PM Indian Standard Time. Rajasthan Royals are currently placed third on the points table, while Mumbai Indians are in sixth position. Royal Challengers Bengaluru occupy the second spot.